

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## కొండూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాయపర్తి, నవంబర్ 5 : మండలంలోని కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 2000–2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులంతా 22ఏండ్ల తర్వాత ఆదివారం ఒక్కచోట కలిశారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆనాటి హెచ్‌ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు దేవయ్య, ఎల్లగౌడ్, వీరాచారి, రామయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఫ్లొరెన్స్, శ్రీలతతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు,

## గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణ



నారాయణ

తొర్రూరు, నవంబర్ 5 : తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ బరిగల నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రవీందర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జీ రవి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం కరుణాకర్, జాయింట్ సెక్రటరీగా కటారపు తిరుపతిరావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు భూక్యా రాజు, రవీందర్, నర్సయ్య, శివరామకృష్ణ, సునీత, సురేశ్, అనిత, అరుణ, వెంకయ్య, రవి, చెంచు రాజు, కొమ్మాలు, రమేశ్, ఐలయ్య, ప్రభాకర్, నవీన్, కుమారస్వామి పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

రాయపర్తి, నవంబర్ 5 : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన అల్ల యాకయ్య కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచన మేరకు ఆదివారం గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు యాకయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, మండల నాయకులు చిన్నాల రాజబాబు, ఆకారపు వెంకటాచారి, ఆకుల సమ్మయ్య, మంగిశెట్టి రాజు, కుల్లా వెంకన్న, మహ్మద్ అమ్జద్‌పాషా, రఫీ పాల్గొన్నారు.



యాకయ్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



దేవరుప్పల : మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్‌ఎస్‌లో చేరిన చినమడూరు కాంగ్రెస్, బీజేపీ నాయకులు

దేవరుప్పుల, నవంబర్ 5 : తెలంగాణను అభివృద్ధిలో దేశంలో అగ్రభాగాన నిలిపిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించి కేసీఆర్ నేతృత్వంలో పాలనా పగ్గాలు చేపట్టబోతుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. చినమడూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు, వేణుగోపాలస్వామి యూత్‌క్లబ్ సభ్యులు, బీజేపీ నాయకులు 30మంది హనుమకొండలోని మంత్రి ఎర్రబెల్లి నివాసంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్, మండల బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు కాముని నర్సింహాస్వామి, గ్రామశాఖ కార్యదర్శి మేడ అంజయ్య, ఉపాధ్యక్షుడు గూడ నర్సయ్య ఆధ్వర్యంలో ఆయా పార్టీలను వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దొంగ సర్వేలతో ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఊహించని స్థానాలు రాబోతున్నాయన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని అధోగతిపాలు చేసిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరన్నారు. తెలంగాణ ప్రజలు స్వయంపాలనను కోరుకుంటున్నారని, ఢిల్లీ పెత్తనాన్ని సహించరన్నారు. పాలకుర్తిలో తాను భారీ మెజార్టీతో గెలవనున్నానని తెలిపారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో యూత్‌క్లబ్ అధ్యక్షుడు మొలుగూరి గణేశ్, ఉపాధ్యక్షుడు రాంపల్లి శ్రీకాంత్, కోశాధికారి బత్తిని సోమరాజ్, ప్రధాన కార్యదర్శి దర్శనం శ్రీకాంత్, మొల్గూరి అజయ్, రాంపల్లి నాగేశ్, సొడం ప్రశాంత్, పరీదుల ఉమేశ్, నారాయణదాసు, సాగర్, దర్శనం కరుణాకర్, బుడిగె వంశీ, పరీదుల సోమేశ్, రాంపల్లి శశికాంత్, రాంపల్లి రాజు, బాచి, రాంపల్లి అఖిల్, ఉదయ్, కొలిపాక శ్రీను, మందాటి ఉదయ్, పరీదుల సందీప్ ఉన్నారు. కార్యక్రమంలో బత్తిని వెంకటేశ్వర్లు, వంగజాల అమరేందర్, జనగాం పరశురాం, ఎం గణేశ్ పాల్గొన్నారు.

### మంత్రి సమక్షంలో చేరికలు

రాయపర్తి, నవంబర్ 5 : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మహ్మద్‌నాసర్, యాకూబ్‌పాషా, ముదిరాజ్ కుల సంఘ ప్రతినిధులు కత్తి ఉప్పలయ్య, మోతే అంజయ్య, కత్తి వెంకన్నలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి చెప్పే మాటలు నమ్మి మండల ప్రజలు మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన దర్దెపల్లి గ్రామస్తులు

పాలకుర్తి : మండలంలోని దర్దెపల్లి గ్రామం నుంచి యాదవ్ యూత్ అధ్యక్షుడు జే రమేశ్ ఆధ్వర్యంలో 20మంది, శాతపురం గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వల్లెపు యాదగిరి ఆధ్వర్యంలో పలువురు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో జనగామ పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని మంత్రి కోరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

### ఏడునూతుల గ్రామం నుంచి..

కొడకండ్ల : మండలకేంద్రంలో ఏడునుతుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారిలో జిలుకర యాదగిరి, జిలుకర లవన్ కుమార్, జిలుకర సుమన్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కీసర ఉమేందర్‌రెడ్డి, బ్రహ్మాచారి, వీరస్వామి, వెంకన్న, సోమన్న పాల్గొన్నారు.



రాయపర్తి : నివాళులర్పిస్తున్న ఉషాదయాకర్‌రావు

## విషజ్వరంతో బాలిక మృతి

**ఉషాదయాకర్‌రావు నివాళి**

రాయపర్తి, నవంబర్ 5 : స్థానిక శాఖా గ్రంథాలయంలో స్వీపర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పాలకుర్తి వెంకటేశ్–మయూరిల కుమార్తె సనూన్య (14) తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకులంలో 8వ తరగతి చదువున్నది. 10రోజుల క్రితం జ్వరం రావడంతో ప్రైవేట్ దవాఖానల్లో చేర్పించి వైద్యం చేయించినప్పటికీ ఫలితం లేకుండా పోయినట్లు స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వారు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకురాలు కాంచనపల్లి వనజారాణిలతో కలిసి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. సనూన్య మృతదేహం వద్ద నివాళులర్పించారు.

### పెద్దవంగరలో..

పెద్దవంగర : మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు బంధు వెంకన్న తండ్రి మల్లయ్య, చింతల పద్మ మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబాలను ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. ఆమె వెంట సర్పంచ్ భాస్కర్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, పాలకుర్తి దేవస్థానం, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ సోమారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ రవీందర్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు కుమారస్వామి, గ్రామ రైతు బంధు సమితి కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, రామ్మూర్తిగౌడ్ తదితరులు ఉన్నారు.

## పాలకుర్తిలో దయాకర్‌రావుకు ఎదురులేదు

**బస్వ సావిత్రి, ఎంపీపీ, దేవరుప్పల మండలం**

దేవరుప్పుల, నవంబర్ 5 : పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపి ఎదురులేని నాయకుడిగా, ఓటమి ఎరుగని బాహుబలి లాంటి మంత్రి ఎర్రబెల్లిని ఢీ కొనడం కనీస రాజకీయ పరిజ్ఞానంలేని ప్రత్యర్థుల నుంచి అవుతుందా అని ఎంపీపీ బస్వ సావిత్రి ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచిన యశస్వినీరెడ్డి రాజకీయాల్లో ఓనమాలు రాని మహిళని అన్నారు. నియోజకవర్గంపై కనీస అవగాహన లేని ఆమె బరిలో ఉంటే చైతన్యవంతమైన జనం నమ్ముతారా అని ప్రశ్నించారు. శనివారం దేవరుప్పులలో పర్యటించిన యశస్వినిరెడ్డి ముందే రాసుకున్న స్క్రిప్ట్‌ను బట్టీపట్టి చదివినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 179గ్రామాలను యశస్విని తిరగాలంటే ఎన్ని నెలలు పడుతుందన్నారు. ఇప్పటికే అనేక సార్లు నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని చుట్టివచ్చిన అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లిని ప్రజలు ఆశీర్వదించి పంపారని తెలిపారు. అందిన సంక్షేమ ఫలాలతో ఇంటింటికీ దయాకర్‌రావు అభిమానులు ఉన్నారన్నారు. విదేశీ డబ్బులు జనంపై కుమ్మరించి గెలవాలనే ఆమె ఆశలు ఫలించవన్నారు. మరోవైపు డబ్బుల ఎర చూపి కొందరిని కాంగ్రెస్ వైపు పార్టీ పిరాయించేలా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గతంలో 53వేల మెజార్టీతో గెలిచి, కేసీఆర్ సర్కారులో ఉత్తమ మంత్రిగా అనేక కేంద్ర ప్రభుత్వ అవార్డులు అందుకున్న దయాకర్‌రావును ఢీకొనడం వీరి వల్ల కాదనేది నిర్వివిదాంశమన్నారు. నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ, ఆపదకాలంలో రెక్కలు కట్టుకుని వాలే ఆయనపై గెలువాలంటే వీరివల్ల అవుతుందా అని ఎంపీపీ బస్వ సావిత్రి ప్రశ్నించారు. ఇక ప్రచారాల్లో దయాకర్‌రావుపై నోరు పారేసుకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

# ‘ఎర్రబెల్లి’తోనే పాలకుర్తి అభివృద్ధి సాధ్యం

- ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు
- జోరుగా బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం

పాలకుర్తి, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వంలోనే పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ మండలంలోని తొర్రూరు గ్రామంలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఎర్రబెల్లి దయాకర్‌రావు హయాంలో కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. అదేవిధంగా పాలకుర్తి, విస్నూర్ చీమలబాయి తండాలో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి మంత్రి ఎర్రబెల్లిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, తొర్రూరు సర్పంచ్ నాయిని మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏనుగల రాంరెడ్డి, ఎంపీటీసీ కౌసల్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సర్పంచ్ లకావత్ రాములమ్మ, ఉపసర్పంచ్ సోమన్న, దొంతమల్ల గణేశ్, జరుపుల కోటేశ్వర్, దేశ్య పాల్గొన్నారు.



పాలకుర్తి : తొర్రూరులో ప్రచారం చేస్తున్న ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు

### గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

రాయపర్తి, నవంబర్ 5 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పార్టీల అధ్యక్షులు, ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భార్టీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు, బొమ్మెర వీరస్వామి, కంది ప్రభాకర్, మందాడి సుదర్శన్‌రెడ్డి, బండి రాజబాబు, చిన్నాల రాజబాబు, ఆకారపు వెంకటాచారి, ఆకుల సమ్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి ఎద్దు మృతి



వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన ఎద్దు

దేవరుప్పుల, నవంబర్ 5 : చిన మడూరులో వాసర్ల మల్లయ్య అనే రైతుకు చెందిన కాడెద్దు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. రైతు మల్లయ్య ఎడ్లను శనివారం రాత్రి తన వ్యవసాయ బావి వద్ద కట్టేసి ఇంటికి వెళ్లాడు. తెంపుకున్న ఎద్దు పక్క రైతు వ్యవసాయ బావి వద్ద మేస్తూ అక్కడ ఉన్న విద్యుత్ తీగ తగలడంతో ఎగిరి బావిలో జారిపడడంతో మృతి చెందింది. ఆదివారం ఉదయం మల్లయ్య వెళ్లి చూడగా కట్టేసిన ప్రాంతంలో ఎద్దు కనిపించలేదు. వెతకగా బావిలో మృతి చెంది ఉంది. రూ.75వేల విలువ ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.